RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 362 పేజీలు - 05 వెల - 04/- బుధవారం18 సెప్టెంబర్ 2024

# ఫేక్ జగన్ నువ్వు మారవు...

- నీ ఫేక్ మూకలు అస్సలు మారరు.! -మంత్రి నారా లోకేశ్.
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై లోకేశ్ స్పందన.
- ఇలా ఫేక్ చేయబట్టే 151 నుంచి 11 సీట్లకు వచ్చావంటూ జగన్ పై వ్యంగ్యం.
- శ్రీవారితో పెట్టుకోవద్దు... ఒక్క సీటు కూడా లేకుండా పోతావ్ అని వార్నింగ్.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 17: సోషల్ మీడియాలో కనిపిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో కలకలంర రేపింది. రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి కుటుంబ సభ్యులు తిరుమల కొండపై అపచారానికి పాల్పడ్డారంటూ దుమారం రేగింది. దీనిపై గుమ్మిడి సంధ్యారాణి కూడా వివరణ ఇచ్చారు. అది తిరుమల వీడియో కాదని, విజయవాడ వీడియో అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఫేక్ జగన్ నువ్వు మారవు నీ ఫేక్ మూకలు అస్సలు మారరు అంటూ ధ్వజమెత్తారు. "ఫేక్ చేసీ చేసీ 151 నుంచి 11కి వచ్చావు మంత్రి సంధ్యారాణి విజయవాడ నివాసంలో జరిగిన పుట్టినరోజు వేడుకలు తిరుమలలో జరిపినట్టు ఫేక్ ప్రచారం చేస్తున్నావు శ్రీవారితో పెట్టుకోవద్దు ఏడుకొండలపై నీ విష రాజకీయాలు వాడొద్దు ఒక్క సీటు కూడా లేకుండా పోతావ్" అని లోకేశ్ ఘాటుగా హెచ్చరించారు.





# ప్రతి ఇంటికి 25వేలు.!

వరద బాధితులకు స్పెషల్ ప్యాకేజ్..

- మొదటి, అంతకంటే పై అంతస్తుల్లోని కుటుంబాలకు రూ.10 వేలు
- రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో నీట మునిగిన ఇళ్లకు రూ.10 వేలు
- వరద బాధితులకు పరిహారం ప్యాకేజీ ప్రకటించిన చంద్రబాబు

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 17: గత పాలకుల నిర్లక్ష్యం, అక్రమాలు శాపంగా మారాయని, బుడమేరు పనులు పూర్తి చేసి ఉంటే ఇబ్బంది వచ్చేది కాదని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సీఎం మాట్లాడారు. వంద రోజుల్లో విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటూ ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. బుడమేరు పూర్తిగా దురాక్రమణ, కబ్జాలు చేశారని మండిపడ్డారు.మూడు బోట్లు వదిలిపెడితే కౌంటర్ వెయిట్‌ను ఢీకొట్టాయని, 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే సమయంలో బోట్లు వదిలారని తెలిపారు. సాధారణ స్థితికి రావడానికి పది రోజులు పట్టిందని, గత ప్రభుత్వం ఉండి ఉంటే ఆరు నెలలైనా సరిపోయేది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులకు యూసీలు ఇవ్వలేదన్నారు. పోలవరానికి ఇచ్చిన కేంద్ర నిధులను మళ్లించారన్న సీఎం, పంచాయతీరాజ్ విభాగంలో రూ.990 కోట్లు మళ్లించారని, ధాన్యం ఇచ్చిన రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు పెట్టారని తెలిపారు.రూ.10.5 లక్షల కోట్లు అప్పు, రూ.లక్ష కోట్ల బిల్లు చెల్లించాలని పేర్కొన్నారు. ఖర్చు పెట్టిన డబ్బులను ఖాతాలో చూపలేదన్న సీఎం, వరదల బాధితుల సాయానికి భారీ స్పందన వచ్చిందని అన్నారు. వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజీని సీఎం ప్రకటించారు. బుడమేరు ముంపులో మునిగిన విజయవాడ నివాసితులకు ముందెన్నడూ లేని విధంగా పరిహారం ప్రకటించింది. గ్రౌండ్ ఫ్లోర్ వరకూ మునిగిన ప్రతీ ఇంటికి 25 వేలు ఆర్థిక సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మొదటి అంతస్తులోని బాధితులకు రూ. 10 వేలు, ఇళ్లలోకి నీళ్లు వచ్చిన బాధితులకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం ఇస్తామని వెల్లడించారు.

చిరు వ్యాపారులకు రూ.25 వేలు ఆర్థికసాయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకూ తోడ్పాటు అందిస్తున్నట్లు చెప్పారు. మిగతాది 2లో...

# అక్టోబరు 1 వరకు బుల్డోజర్ చర్యలు వద్దు


2లో.

- దేశవ్యాప్తంగా బుల్డోజర్ సంస్కృతిపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- పలు రాష్ట్రాల్లో నేరస్తులు, సంఘ వ్యతిరేక శక్తుల ఇళ్ల కూల్చివేత
- బుల్డోజర్ న్యాయం పేరిట చర్యలను నిరసిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు
- విచారణ చేపట్టిన ద్విసభ్య ధర్మాసనం

# ఢిల్లీ సీఎంగా అతిశి

- ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ఆప్
- ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్
- లెఫ్టినెంట్ గవర్నర్‌కు రాజీనామాను సమర్పించిన కేజ్రీవాల్
- నూతన శాసన సభా పక్ష నేతగా అతిశీ ఎంపికైనట్లు వెల్లడి
- మరో వారం రోజుల్లో సీఎంగా ప్రమాణం చేయనున్న అతిశీ

న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 17: దిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో..ఆయన స్థానంలో అతిషీని తదుపరి సిఎంగా ఆప్ నేతలు ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించిన నేపథ్యంలో తర్వాత సిఎంగా ఎవరు బాధ్యతలు తీసుకుంటారనే ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి అతిషిని ఢిల్లీ కొత్త సిఎంగా కేజ్రీవాల్ ప్రకటించారు. సిఎంగా ఆతిషి బాధ్యతలు చేపడతారని ఆయన వెల్లడించారు. సిఎంగా ఎవరిని నియమించాలని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కేజ్రీవాల్ చర్చించారు. అనంతరం శాసనసభా పక్ష సమావేశంలో మంత్రి అతిషి పేరును ప్రతిపాదించారు కేజ్రీవాల్.ఈ ప్రతిపాదనకు శాసనసభాపక్షం ఆమోదం తెలిపింది. మిగతాది 2లో...


మిగతా 2లో.

# నేడు షర్మిల నిరసన దీక్ష.!




ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 17: విజయవాడలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం దగ్గరఉదయం 10 గంటలకు ఏపీసీసీ నిరసన దీక్ష ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి చేపట్టనున్నారు. రాహుల్ గాంధీపై బీజేపీ, శివసేన పార్టీ నేతలు చేసిన వాఖ్యలకు నిరసనగా దీక్షబీజేపీ, శివసేన నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ మిగతాది 2లో...

# ఏపీలో మరో ప్రభుత్వ పథకం పేరు మార్పు.!

- -ఇప్పటికే పలు పథకాల పేర్లను మార్చిన కూటమి ప్రభుత్వం.
- '-శాశ్వత భూ హక్కు-భూ రక్షణ పథకం' పేరు మార్పు.
- -'ఏపీ రీ సర్వే ప్రాజెక్టు'గా మారుస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు.

# అక్టోబర్ 1 నుంచి నూతన మద్య విధానం అమలు..!

- కొత్త మద్య విధానంపై కమిటీ కసరత్తు
- వివిధ రాష్ట్రాల పాలసీల వివరాలు సేకరణ
- సిఎం చంద్రబాబుతో చర్చించిన కేబినేట్ కమిటీ
- గతంలో జె బ్రాండ్‌తో రాష్ట్ర ఆదాయం దోపిడీ
- నేడు కేబినేట్ ముందుకు మద్యం విధానం
- వివరాలు వెల్లడించిన మంత్రుల కమిటీ
- -గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు.
- -ప్రజారోగ్యం దృష్ట్యా కొత్త ఎక్సైజ్ విధానం.



ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 17: రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకు అందించేలా కొత్త ఎక్సైజ్ పాలసీని రూపొందించడం జరుగుతుందని మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు కొల్లురవీంద్ర, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం రాష్ట్ర సచివాలయం, 4వ బ్లాక్ లోని ప్రచార విభాగంలో మీడియా సమావేశం నిర్వహించారు. మిగతాది 2లో...

# వైయస్ వివేక హత్య కేసును విచారణ చేయించండి.!



- సీఎం చంద్రబాబును కోరిన వైఎస్ సునీత.
- -సీఎం చంద్రబాబును వివేకా కుమార్తె సునీత దంపతులు కలిశారు.
- -కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలపై విచారణ చేయించాలని కోరారు.
- -సునీత ఫిర్యాదుపై సీఎం సానుకూలంగా స్పందించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం18 సెప్టెంబర్ 2024

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల,సెప్టెంబర్ 17:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు.
మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులచే స్వచ్ఛతా హి ప్రతిజ్ఞ చేయించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మన చుట్టూ పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతు బాధ్యతగా స్వీకరించాలన్నారు. నీరు నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి వాటిని పరిశుభ్రం చేయడంతోపాటు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఇక్కడ చెత్త వెయ్యరాదన్న భావన అందరిలో కలిగేలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. షాపింగ్ కాంప్లెక్సులు, దుకాణాలు, రోడ్లపై చెత్త వేయడం, ఇళ్లలోని చెత్తను శుభ్రపరిచి కాలువల్లో వేయడం మానుకోవాలని ఆమె తెలిపారు. రహదారులు, మురికి కాలువలు శుభ్రం చేసేందుకు పారిశుద్ధ్య సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని వాళ్ళ ఆరోగ్య రక్షణకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్పు చేసేందుకు ప్రజలు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు, ఎకో టూరిజం ప్రదేశాలు ఉన్నాయని... ప్రక్క రాష్ట్రాల నుంచి నంద్యాల జిల్లాకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదం, ఆనందంగా కలిగించేలా స్వచ్ఛతను పాటించాలని జిల్లా ప్రజలను కలెక్టర్ సూచించారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో
# భాగవత గ్రంథాన్ని ఊరేగింపు



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ సెప్టెంబర్ 17: భాగవతం భక్తిరస రాజమని, సాక్షాత్తు శ్రీమహావిష్ణువు హయగ్రీవుని రూపంలో బాధ్రపద మాసంలో బ్రహ్మదేవునికి ఉపదేశించాడని, బ్రహ్మ నుండి నారదునికి, నారదుని నుండి వ్యాసునికి, వ్యాసుని నుండి శుకునికి, సూతమహర్షికి, పరీక్షిత్తుకు ఇలా భూలోకంలోని మానవులను తరింప చేయుటకు భాగవతం అవతరించినదని వక్కాణించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన భాగవత సప్తాహ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబోపన్యాసం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతు భారతీయ సంస్కృతి జీవనవాహినిగా ప్రవహించాలంటే రాబోయే తరాలకు ఈ ఋషి సంపదను పంచాలని, ఆపని తిరుమల తిరుపతి దేవస్థానములతో పాటు సమాజంలోని ధార్మిక సంస్థలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. భాగవత ప్రవచకులు ఉపన్యాస కోకిల, గండపెండేర సత్కార గ్రహీత డాక్టర్ వైష్ణవ వేంకట రమణ మూర్తి చేసిన భాగవత అవతారిక భక్తులను ఎంతగానో ముగ్ధులను చేసినది . అంతకు ముందు పల్లకిలో భాగవతాన్ని భజనమండళ్ళతో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి. వీరాంజనేయరావు, ఆర్ ఎస్ ఎస్ కుటుంబ విభాగ్ ప్రముఖ్ సి.రామకృష్ణ, మాధవరావు, పుల్లయ్య, నాగరాజు, శ్రీనివాసులు రెడ్డి, రాధాకృష్ణమూర్తి, నాగరాజు, సంజీవరాయుడు, రామారావు, ఆవోపా మహిళా మండలి ప్రముఖులు సుజాతా, బైసాని ప్రసన్న, గోసేవ ప్రముఖ్ డి.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేత ఆల్బెండజోల్ మింగించండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ సెప్టెంబర్ 19: జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత విద్యార్థుల చేత నులిపురుగుల నివారణ మాత్రలు ముగించాలని ప్రధానోపాధ్యాయాలను ఆదేశించారు. ఈరోజు మిస్సయిన విద్యార్థులకు ఈనెల 25వ తారీకు కచ్చితంగా నులి పురుగుల నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.
నులిపురుగుల వల్ల జీర్ణాశయంలో కలిగే అనారోగ్య సమస్యలు, ముఖ్యంగా ఆడపిల్లల్లో వచ్చే రక్తహీనత గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలలో వచ్చే రక్తహీనతకు ప్రధాన కారణం నులి పురుగులేనని వీటి నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గురువారం పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలను తప్పనిసరిగా మింగాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి అలవాట్లపై విద్యార్థులకు నేర్పించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వాస్థ జిల్లా ప్రోగ్రామ్ అధికారి కాంతారావు నాయక్ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, డిప్యూటీ డీఈవో బ్రహ్మం, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిని రమ్యకృష్ణ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు,ఈకేవైసీ నమోదు చేయించుకోండి



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 17: నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు ఊడుమాల్పురం మరియు భీమవరం రైతు సేవా కేంద్రాలని సందర్శించి ఇ-పంట నమోదు ఇ- కే.వై.సి కార్యక్రమాలను పర్యవేక్షించటం జరిగినది. కార్యక్రమములో భాగంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు యొక్క పొలమును ఇ-పంట లో నమోదు చేయాలని 100 శాతము ఇ-కే.వై.సి. చేయించాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించడం జరిగినది. అలాగే ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని పంట నమోదు చేపించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అయిన పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, మద్దతు ధర పై పంటల కొనుగోలు మరియు ఇతర పథకాలు అందుతాయని రైతులకు తెలియజేసారు. నంద్యాల మండలంలో ప్రతి గ్రామములో 100 శాతం పంట నమోదు, ఇ-కే.వై.సి. 23.09.2024 వ తేదీ లోపు పూర్తి చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమములో రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మోది జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం







ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 17: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశం మేరకు , నంద్యాల జిల్లా ఇంచార్జ్ రమేష్ నాయుడు, నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో నంద్యాల బిజెపి పట్టణ కమిటీ నిర్వహణలో విజయ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగారెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, పట్టణ అధ్యక్షుడు కశెట్టి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఇనుగూరు రమేష్ బాబు, గాండ్ల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి చల్లా మధు, కార్యదర్శి పసపుల శివ సాయి, ప్రసాద్ రెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బత్తిని స్వాతి, కేశవరెడ్డి విద్యా సంస్థల అధ్యాపకులు రక్తదానం చేయడమైనది. వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వడం అయినది విజయబ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు బాబా తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం 49,999 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపిన ఉప్పర సంఘం నాయకులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 17: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల జిల్లా శ్రీ భగీరథ నగర (ఉప్పర) సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరి సురేష్ కుమార్, జిల్లా ట్రెజర గాజుల పల్లె శ్రీనివాసులు మరియు సంఘం నాయకులు అందరి కృషితో వరద బాధితుల సహాయార్థం 49,999 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ నగదును ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్ కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) బ్యాంక్ ద్వారా నగదును జమ చేయడం జరిగిందని ఆ జమ చేసిన ఓచర్ ను నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ శ్రీ భగీరథ నగర ఉప్పర సంఘం నాయకులు తమ వంతు ఆర్థిక సహాయం వరద బాధితులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు ఇలాగే ముందుకు వచ్చి తమ వంతు వరద బాధితుల కోసం సహాయ పడాలని పిలుపునిచ్చారు.

# నిరుపేదల సొంతంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 17:** నిరుపేదల సొంతింటి కలలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భువనేశ్వర్ నుంచి పి ఎం ఏ వై గ్రామీణ్ మరియు అర్బన్ కు సంబంధించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 విధివిధానాలను ప్రారంభించిన భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశంలోని గ్రామీణ మున్సిపల్ ప్రాంతాలు మరియు అర్బన్ డెవలప్మెంట్ ప్రాంతాలలో 2023 24 సంబంధించి నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఒక కోటి కొత్త ఇండ్లకు భువనేశ్వర్ నుండి ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. అలాగే ప్లస్ 2024 యాప్ ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. వర్చువల్ సమావేశం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జారీచేసిన నూతన విధివిధానాలను ప్రతి ఒక్కరు అవగాహన కలిగించుకోవాలన్నారు. ఇల్లులేని ప్రతి నిరుపేదకు ఒక గూడు ఏర్పాటు చేయడం మనందరి బాధ్యత అన్నారు. జిల్లాలో ఇప్పటికే గృహాలు మంజూరైన వారందరూ త్వరగా ఇళ్లను పూర్తిచేసుకునేలా గృహ నిర్మాణ శాఖ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాలన్నింటిని కల్పించాలన్నారు. సొంత ఇంటిలో ప్రతి కుటుంబం ఆనందంగా జీవించేలా అన్ని సౌకర్యాలు సమన్వయంగా పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం తుది దశలో ఉన్న గృహాలన్నింటిని త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి పత్రాలు పంపిణీ చేశారు.

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నేర సమీక్ష సమావేశం




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 17:నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న అసహజ మరణాలు మరియు మిస్సింగ్ కేసుల పురోగతి గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల జిల్లాలో గల అన్నీ పోలీస్ స్టేషన్ లలో లాంగ్ పెండింగ్ లో ఉన్నటువంటి అసహజ మరణాలు మరియు మిస్సింగ్ కేసుల విచారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి తో పాటు డీసీర్బ్ సీఐ జయరాములు , స్పెషల్ బ్రాంచ్ సీఐ లు మోహన్ రెడ్డి, ఎరిషా వలి గారు, విజయ భాస్కర్, నంద్యాల తాలూకా సీఐ అశ్రర్ బాషా , నంద్యాల 2 టౌన్ సీఐ ఇస్మాయిల్ , సైబర్ సెల్ %డ% సోషల్ మీడియా సీఐ ప్రియతమ్ రెడ్డి గారు, వివిధ పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు మరియ సీసీ నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ రాజేష్ పుట్టినరోజు వేడుకలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 17:
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేఖరి రాజేష్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. అనంతరం విలేఖరి రాజేష్ కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. మీడియా రంగంలో దాదాపు 25 సంవత్సరాలు పైగా ఉంటూ ప్రజలకు ప్రతినిధులకు అధికారులకు మధ్యవర్తిగా ఉంటూ సమాచారాన్ని సేకరిస్తూ ప్రజలకు తెలియజేస్తూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న రాజేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేఎల్ దీపక్ రెడ్డి మాజీ కౌన్సిలర్ దస్తగిరి చూరి షేక్ మున్నా అలీ వడ్డే జనార్ధన్ , ఇమ్రాన్ ఇసుక చాంద్ లాయర్ బాలహాజీ ఆదిల్ , మరాఠీ సూరి మాబు ఫరూక్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక లక్ష్యాలను చేరుకోండి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 19:
వంద రోజుల ప్రణాళికలో భాగంగా శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాలను అక్టోబర్ రెండో తేదీ లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 100 రోజుల ప్రణాళికల లక్ష్యాల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వందరోజుల ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖకు సంబంధించి 8 పారామీటర్లలో సేంద్రియ వ్యవసాయము, సీసీఆర్సీ కార్డ్స్, ఈ పంట నమోదు పూర్తయిందన్నారు. భారీ వర్షాలకు 17,523 ఎకరాలలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహార నివేదికలను ప్రభుత్వానికి పంపామన్నారు. 400 ఎకరాలలో గుర్తించిన పండ్ల తోటల పెంపకానికి చర్యలు తీసుకోవడంతోపాటు 57 ఆయిల్ ఫామ్ ప్లాంటును ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో ఉన్న పశు సంపదకు డీ వార్మింగ్, వ్యాక్సినేషన్ పూర్తయిందన్నారు. నిర్దేశించిన 650 మినీ గోకులం షెడ్లకు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. లీజులో ఉన్న 124 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, నాలుగు రిజర్వాయర్లలో చేపల పెంపక ఉత్పత్తికి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అటవీ



ప్రాంతంలో వందరోజుల ప్రణాళికలో భాగంగా రిజర్వ్ ఫారెస్ట్ లో 1,83,600 మొక్కలను నాటామన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కనీస మరమత్తులకు అత్యవసర మరమత్తులకు 32 కోట్ల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామన్నారు. గత సంవత్సరం బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాలలో మండలాలలోని 11 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసామని, ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి ఫారం పాండ్ తవ్వకాలకు చర్యలు తీసుకోవాలని గ్రౌండ్ వాటర్, డ్వామా అధికారులను ఆదేశించారు. పర్యాటకశాఖ ద్వారా తయారుచేసిన 7 సర్క్యూట్ల బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరులో 13వ శతాబ్దంలో నిర్మించిన సూర్యనారాయణ దేవాలయము, కొలనుభారతి దేవాలయాలకు సంబంధించిన ఫోటోల ప్రదర్శన కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద 4820 దరఖాస్తులను ఆమోద నిమిత్తం




ప్రభుత్వానికి నివేదించామన్నారు. 111 పరిశ్రమలకు సింగల్ డెస్క్ విధానం ద్వారా అనుమతులు మంజూరు చేశామన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణకు గుర్తించిన లోపాలపై సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయాలని ఆమె సూచించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ద్వారా గ్రామీణ మరియు పట్టణ రోడ్ల మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో ప్రాంగణంలో ఇటీవలే మహిళా మార్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, 150 ఇళ్లకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓడిఎఫ్, ప్లస్ సర్వే 98.13 శాతం పూర్తయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని క్లియర్ చేసి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ వేణుగోపాల్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో

# వరద బాధితులకు సహాయం

**-రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి ల చేత పంపిణీ.**

**-1000 మందికిబాధితులకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున బియ్యం కిట్ల పంపిణీ.**





ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 17:
బుడమేరు వరద బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన వరద ముంపు బాధితులు అందరినీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు.

మంగళవారం పంజా సెంటర్ ప్రాంతంలో నంద్యాల కు చెందిన గురు రాఘవేంద్ర విద్యాసంస్థల తరఫున డైరెక్టర్లు షేక్షావల్ రెడ్డి, మౌలాలి రెడ్డి నేతృత్వంలో ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున 1000 మందికి బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు ఎన్ఎండి ఫరూక్,బీసీ జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వరద ముంపుతో నష్టపోయిన బాధితులు అందరినీ ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా అధికార యంత్రాంగం ఇంటింటికి వెళ్లి పరిశీలించి నివేదిక రూపొందించడం జరిగిందన్నారు. విపత్తు కారణంగా బాధితులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వ యంత్రాంగం, మంత్రివర్గం నిరంతర%శీ% అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు, వివిధ సేవా సంస్థలు, విద్యాసంస్థలు,ఎందరో దాతలు, వివిధ వర్గాలకు చెందిన వారంతా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందజేస్తూ తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ధన రూపేనా, వస్తురూపేనా, వస్త్ర రూపేనా దాతలు రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడకు వచ్చి





ముంపు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలోనే బాధితులకు చేయూతని అందిస్తున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రులు ఫరూక్, జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఫారూక్ షబ్లీ, టిడిపి మైనార్టీ నాయకుడు ఎంఎస్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జంప్ రోప్ లో ప్రతిభ కనబరిచిన నారాయణ స్కూల్ విద్యార్థులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 17:
నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లోని నారాయణ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు వెంకట సాయి కుమార్, కృష్ణ కార్తీక్, కీర్తి ,సౌమ్య మరియు షమీ ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాందేడ్ లో జరిగినటువంటి జూనియర్ సబ్ జూనియర్ జాతీయ జంప్ రోప్ కాంపిటేషన్ లో ప్రతిభ కనబరిచి వెంకట సాయి మొదటి స్థానంలో నిలవగా కృష్ణ కార్తీక్ షమీ రెండవ స్థానంలో నిలవగా కీర్తి సౌమ్య తృతీయ స్థానంలో నిలిచి అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించబోతున్నందుకు ప్రిన్సిపల్ అంజనీ దేవి చాలా గర్వకారణంగా ఉందంటూ విద్యార్థులను అభినందనలతో కొనియాడారు. అలాగే నారాయణ పాఠశాల యాజమాన్యం చదువుతోపాటు క్రీడల్ని కూడా ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జోన్ ఏజీఎం ప్రశాంత్ కుమార్ ఆర్ఐ చంద్రమౌళీశ్వర రెడ్డి విద్యార్థులను అభినందించారు. అలాగే జంపు రోప్ అధ్యక్షుడు రమేష్ వ్యాయామ ఉపాధ్యాయులు గౌస్, అనిల్, డీన్ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపల్స్ షీలా గాయత్రి,ఏవో జాకీర్ హుస్సేన్ సహకారం చాలా ఉందంటూ ఏజీఎం ప్రశాంత్ కుమార్ అభినందించడం జరిగింది.

# అప్కాస ఉద్యోగస్తుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ సెప్టెంబర్ 17:
ఆఫర్స్ ఉద్యోగ జీవితాలు తక్షణమే విడుదల చేయాలని అలాకానిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాముడు డిమాండ్ చేశారు.అప్కాస్ ఉద్యోగస్తులతో కలిసి నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రణత్, నాగరాముడుజీతాలు విడుదల చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తాం.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపకాస్ పేరుతో గత ప్రభుత్వం ఒక్క రోజులోనే నోటిఫికేషన్ విడుదల చేసి అర్హత కలిగిన వారు తక్షణమే డ్యూటీలో జాయిన్ అవ్వాలని చెబితే ఏమి ఆలోచన చేయకుండా ఉద్యోగంలో జాయిన్ అయి గత 15 నెలలుగా ఉద్యోగం చేస్తున్నటువంటి అపకాస్ ఉద్యోగస్తుల సేవలను గమనించకుండా ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడం చాలా దారుణమని వారన్నారు.గత ప్రభుత్వంలో వచ్చిన జాబులు అని ప్రభుత్వం ఆలోచన చేయకుండా ప్రస్తుత ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతూ జీతాలు ఇవ్వకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలని వీరిని ఇబ్బంది పెట్టాలని ఆలోచన చేస్తూ జీతాలు ఇవ్వకుండా టిడిపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు తెలిపారు. కావున ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వం అని ఆలోచన చేయకుండా తక్షణమే అపకాస్ ఉద్యోగస్తుల పెండింగ్లో ఉన్నటువంటి అన్ని నెలల జీతాలను విడుదల చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని వారు తెలిపారు. నంద్యాల లో న్యాయశాఖ మంత్రిగా ఉన్నటువంటి ఫరూక్, ఎంపీ శబరి స్పందించి వారి జీతాలు విడుదల చేసేందుకు కృషి చేయాలని వారు అన్నారు. అపకాస్ ఉద్యోగస్తుల జీతాలను తక్షణమే విడుదల చేయకపోతే ఉద్యోగస్తులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ విష్ణు, రవి, మధు, నాయకులు లోకేష్, పాములేట్టి, జనార్దన్,అపకాస్ ఉద్యోగస్తులు జక్కం రవి ఎం నా మల్లేశ్వరి ఎస్ పర్వీన్ హరికృష్ణ ఇంద్రసేనారెడ్డి వినోద్ కుమార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధుల సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 17: సెప్టెంబర్ 17స్వాతంత్ర్య సమర యోధులు వావిలాల గోపాలకృష్ణయ్య జయంతి న ం ద ర్భ ం గా డో న్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుడు, పద్మభూషణ పురస్కార గ్రహీత, కళా ప్రపూర్ణ బిరుదు గ్రహీత వావిలాల గోపాలకృష్ణయ్య జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ను ధ్వంసం చేయాలన్న ఆలోచన కేంద్రానికి లేదుం : పురందేశ్వరి

**విశాఖ స్టీల్ ప్లాంట్ పై స్పందించిన పురందేశ్వరి**

**ప్లాంట్ ను లాభాల బాటలోకి తీసుకురావాలన్నదే కేంద్రం యోచన అని వెల్లడి**

**కేంద్రమంత్రి కుమారస్వామి కూడా సానుకూలంగా స్పందించినట్టు వివరణ**



విశాఖ సెప్టెంబర్17 ( ఆంధ్ర ప్రగతి ):
విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్రం వైఖరి ఏమిటన్నది ఇంకా స్పష్టత రాలేదు. దీనిపై ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి స్పందించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ధ్వంసం చేయాలని కేంద్రం భావించడంలేదని స్పష్టం చేశారు. అభివృద్ధి చేయాలనే ఆలోచన తప్ప, ధ్వంసం చేయాలనే ఆలోచన కేంద్రానికి లేదని అన్నారు. ఉక్కు పరిశ్రమను పరిరక్షించి, లాభాల బాటలోకి తీసుకురావాలన్నదే కేంద్రం యోచన అని వివరించారు. కేంద్రమంత్రి కుమారస్వామి కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ ను సందర్శించారని, ఆయన కూడా పరిశ్రమ పట్ల సానుకూలంగా స్పందించారని పురందేశ్వరి వివరించారు. రాజమండ్రిలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.